తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :58 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఆగస్టు 23, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656



తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు

ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో
# అంబులెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది మిగతా2లో...

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి


2లో


## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల
# తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్టు 22(తెలుగు వెలుగు):**బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ మిగతా2లో...


2లో

# సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లో తుదిశ్వాస

విద్యార్థి నేత నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగిన ప్రస్థానం

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మద్దతు ఇచ్చిన నేత

నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం

సురవరం మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

తెలంగాణ మట్టిబిడ్డ సుధాకర్‌రెడ్డి: కేసీఆర్

## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

● పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ ● అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం ● విచారణ నాలుగు వారాలకు వాయిదా



**హైదరాబాద్, 22(తెలుగు వెలుగు):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. మిగతా2లో...



# నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

**తిరువనంతపురం,ఆగస్టు 22(తెలుగు వెలుగు):** విపక్షాల తరపున ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తున్న జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి కారణంగా దేశంలో నక్సలిజం బలపడిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. సల్వాజుడుం కేసులో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇవ్వకపోయి ఉంటే 2020 కన్నా ముందుగానే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అంతమొందించి ఉండేవారమని పేర్కొన్నారు. మలయాళం పత్రిక మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు. ఉప రాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవడంతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత దిగజారాయని అన్నారు. 'సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నక్సలిజానికి సాయం చేశారు.ఆయన సల్వా జుడుం తీర్పునిచ్చారు. సల్వా జుడుం తీర్పు ఇవ్వకపోయి ఉంటే నక్సల్స్ ఉగ్రవాదం 2020నాటికే అంతమై ఉండేది. నక్సల్స్ సిద్ధాంతాలతో స్ఫూర్తి పొందినందునే ఆయన సల్వాజుడుం తీర్పునిచ్చారు' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. మావోయిస్టులపై పోరాటంలో భాగంగా గిరిజన మిగతా2లో...

## కెసిఆర్ పాలనలో
# యూరియా కొరత లేదు



ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** రైతులను అరిగోస పెడుతున్న ప్రస్తుత కాంగ్రెస్ పాలకుల పతనం ప్రారంభమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. రైతులకు యూరి యా సరఫరాలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పరిపాలన అంటే ఏమి టో తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వం, ముందుచూపు, పకడ్బందీ పాలన అంటే ఏమిటో ఇప్పుడు తెలంగాణ సమాజానికి అర్థమైందని కెటిఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా సంక్షోభం పైన ఆయన స్పందిస్తూ, చిల్లర రాజకీయాలు తప్ప పరిపాలన తెలియని అసమర్థులు రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు, కన్నీళ్లు వచ్చాయని ధ్వజమెత్తారు. ఒకవైపు బూతులు మాట్లాడడం మిగతా2లో...



## 25న తెలంగాణ కేబినెట్ భేటీ

బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ

కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్, 22(తెలుగు వెలుగు):**తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న మిగతా2లో...

## సిపిఐ కార్యదర్శిగా
# కూనంనేని
- వరుసగా
రెండోసారి ఎన్నిక


2లో

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం


2లో

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

**● వరుసగా రెండోసారి ఎన్నిక**

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ప్రజాగొంతుక, పీడిత ప్రజల ఆశాజ్యోతి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా గాజుల రామారంలోని కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో శుక్రవారం సాంబశివ రావును ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఐ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం శాసనస భ్యుడిగా ఉన్న సాంబశివరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పార్టీ మహా సభల సందర్భంగా ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివ రావు పార్టీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నక్సల్స్‌కు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యువతను కోయ కమాండోలు, సల్వా జుడుం పేరిట ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడాన్ని సుప్రీంకోర్టు 2011లో రద్దు చేసింది. ఇది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని నాడు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి తీర్పు చెప్పారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ నక్సలిజాన్ని ప్రోత్సహించే వ్యక్తిని తమ అభ్యర్థిగా నిలబెట్టిందని షా ఆరోపించారు.

## సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిశారు. సీపీఐ రాష్ట్ర మహాసభలు మూడు రోజులుగా హైదరాబాద్ శివారులోని జరుగుతుండగా, శుక్రవారం నూతన కమిటీ ఎన్నికతో సభలు ముగిశాయి. ఇంతలోనే సురవరం మరణ వార్త తెలియడంతో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సురవరం మరణం విషయం తెలియగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది.

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

**● బిజెపి అంటే ఎందుకంత భయం: ప్రభుత్వంపై బండి విమర్శ**

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు. జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళు తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)


తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు, మరోవైపు వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కెసిఆర్‌కు ఉన్న స్పష్టమైన తేడా నాలుగు కోట్ల తెలంగాణ సమాజానికి ఇప్పుడు అర్థమైపోయిందని వ్యాఖ్యానించారు.గతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో యూరియాను సకాలంలో తెప్పించడానికి ఎన్నెన్ని ప్రణాళికలు, కసరత్తులు జరిగాయో ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులతో కెసిఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారని, కేంద్రానికి ప్రతి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు సమర్పించేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఎసిలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, సరఫరాను పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేసేవారని తెలిపారు. యూరియా సరఫరా కోసం దక్షిణ మధ్య రైల్వే అధికారులకు స్వయంగా కెసిఆర్ ఫోన్ చేసి, 25 స్పెషల్ గూడ్స్ ట్రెయిన్‌లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారని పేర్కొన్నారు. అవసరమైతే పక్క రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో నేరుగా సంప్రదింపులు జరిపి, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారని తెలిపారు. కెసిఆర్‌కు ఉన్న ఈ ముందుచూపు, దక్షత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం రైతులను కష్టాల పాలు చేస్తోందని ఆరోపించారు. పరిపాలనలో కెసిఆర్‌కు ఉన్న అనుభవం, స్పష్టత ప్రస్తుత పాలకులకు లేవని, అందుకే రైతులు ఇబ్బందులు పడుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు.

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

**పాట్నా, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

## ఎసిబికి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్

**కరీంనగర్,ఆగస్టు 22(తెలుగు వెలుగు):** జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎసిబి వలకు చిక్కారు.వివరాలలోకి వెళితే.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఒక బాధితుడి నుంచి రూ.5 వేలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ డిమాండ్ చేశాడు. అయితే, లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు శుక్రవారం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ లంచం డబ్బులు స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు. తదుపరి విచారణ కోసం అతనిని కరీంనగర్ కోర్టుకు తరలించనున్నట్లు- ఎసిబి డిఎస్‌పి మధు తెలిపారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**● 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**హైదరాబాద్, ఆగస్టు 22(తెలుగు వెలుగు):** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 23 ఆగస్టు 2025



## పంచాయతీ కార్యదర్శులను ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడండి.

**- కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నీరడి రాజు.**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 22** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సెక్రటరీల ఆర్థిక ఇబ్బందులు తొలగించి వారిని వెంటనే ఆదుకోవాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నీ రడి రాజు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక శానిటైజర్, మురికి కాలువలు, విద్యుత్తు దీపాలు, ట్రాక్టర్లకు డీజిల్ ల వంటి పనులు చకచకా నడవకపోవడం వల్ల ప్రజలు బాగా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. అలాగే వేసవి కాలంలో బోరు మోటర్లు రిపేరు వంటి చిన్న చిన్న రిపేర్లకు డబ్బులు లేక పనులు చకచకా నడవలేకపోతున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఫిర్యాదు చేశామన్నారు.

## రేవంత్ రెడ్డి గారూ..!

**మీ అక్రమ అరెస్టులకు బెదిరేదిలేదు**

**సేవ్ హైదరాబాద్‌కు బిజెపి పిలుపు**

**శాంతియుతంగా నిరసన తెలిపితే అడ్డుకుంటారా**

**కాంగ్రెస్ ఖతం అయితేగానీ, సమస్యలకు పరిష్కారం దొరకదు!**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**



జిహెచ్ఎంసిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను హౌస్ అరెస్టులు చేయడం తగదని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాళాలు పొంగడం, రోడ్లు కుంగడం, గల్లీలలో విద్యుత్తు తీగల సమస్యలతో పలువురు చనిపోవడం, కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు, చినుకు పడితే చాలు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, అంతర్గత మురుగు కాలువలు, త్రాగునీరు సమస్యలు, రోడ్ల డ్యామేజీతో సతమతం అవుతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ శాంతియుతంగా నిరసన తెలపడానికి పిలుపునివ్వగా, దానిని అడ్డుకోవడం కోసం పోలీసులను ఉసిగొలిపి మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తే తప్ప సమస్యలకు పరిష్కారం దొరకదని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని, భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో అనేక మార్గాల్లో పోరాటాలను ఉదృతం చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న పోరాటాలకు ప్రజలంతా మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు..

## సంతాపూర్‌లో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పవిత్రమైన సందర్భాలలో పాల్గొనడం ఎంతో అనందదాయకమన్నారు. ఈ వేడుకలో భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని నరసింహస్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో సంతపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, సాజీద్, నరేందర్ రెడ్డి, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, రజినీకాంత్ గౌడ్ గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు..

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.

**తెలంగాణ ఉద్యమకారుడు పి.రాములు నేత .**




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్ట్ 22:** యావత్తు తెలంగాణ సమాజం రోడ్లపైకి రాకముందు కల్తీ ,నకిలీ వ్యాపారాలను పరిశ్రమల కాలుష్యాన్ని కార్మికులపై మోసాలను ప్రభుత్వాలు అధికార యంత్రాంగం తో పూర్తిగా అరికట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారతదేశం నుండి వచ్చిన వర్తకులు పరిశ్రమల పెట్టుబడిదారులు తెలంగాణ ప్రాంతంలో నాణ్యతలేని తినుబండరాలను నకిలీ వస్తువులను విక్రయిస్తూ తెలంగాణ ప్రజలను పూర్తిగా మోసానికి గురి చేస్తున్నారు. వీరి బారిన పడి అనేక మంది ప్రజలు తమ ఆరోగ్యాలు కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ ప్రాంతంలో పెట్టుబడిదారులుగా వచ్చిన పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పి కార్మిక చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కి తెలంగాణ ప్రాంతంలోని నవయువ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకొని వారికి సరిపడా వేతనాలు ఇవ్వకుండా సరైన సౌకర్యాలు కల్పించకుండా వారి ఆరోగ్యాలను సమయాన్ని ఆర్థిక పరిస్థితులను నిలువున దోచుకుంటున్నారు .కర్మ గారాల యజమాన్యాలు మన గడ్డమీద టికానపెట్టి మన ప్రాంతంను కాలుష్యంతో నింపి వేస్తున్నారు. వీరి బారిన పడి ప్రజలు అనేక సందర్భాల్లో అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయాలపై జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి.రాములు నేత తేదీ 22 -8 -2025 నాడు జహీరాబాద్ బందుకు పిలుపునివ్వగా జహీరాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు . బందు పిలుపును అడ్డుకున్నారు కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ , మాదినం శివప్రసాద్ , ప్యార్ల దశరథ్ జహీరాబాద్ కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సంతోష్ లను ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలిపెట్టారు.

## యూరియా విన్నపాలు.. వింటారా మంత్రి గారు..

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కేటాయించిన యూరియా వెంటనే అందజేయాలని విజ్ఞప్తి..**

**జిల్లేడు చౌదరిగుడా మండలానికి ఏఎంసీ మంజూరు చేయాలని వినతి**



షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రైతుల కోసం కేటాయించిన యూరియా వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం మంత్రిని కలుసుకున్న ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గానికి 1,271 బస్తాల యూరియా కేటాయింపు జరిగిందని, అయితే ఇప్పటిదాకా 6,750 బస్తాలు మాత్రమే వచ్చిందని పేర్కొన్నారు. మిగతా యూరియాని కూడా వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లేడు చౌదరిగుడా మండలానికి అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం... ప్రభుత్వ లక్ష్యానికి నిర్వేదం!

**పాపిరెడ్డి గూడలో ప్రజలకు దూరంగా పనుల జాతర కార్యక్రమం**

**ప్రశ్నార్థకంగా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి**



కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లడవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పనుల జాతర కార్యక్రమంలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పంచాయతీ కార్యదర్శి అయిష్టత చూపుతున్నట్లు గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించ తలబెట్టిన పనుల జాతర కార్యక్రమం పైన మండల స్థాయి అధికారులు ముందుగానే ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేసారు. అయినప్పటికీ పాపిరెడ్డి గూడ గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం వాటిని పాటించేందుకు వెనుకడుగు వేస్తున్నాడనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలోనే శుక్రవారం గ్రామంలో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి ప్రభుత్వం ఆశించిన స్పందన కొరబడింది. పనుల జాతర కార్యక్రమం పైన గ్రామాలలో ముందస్తుగా డప్పు తో చాటింపు వేయించి, ఉపాధి కూలీలు గ్రామ ప్రజలతో కలిసి గ్రామసభ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ పాపిరెడ్డి గూడ పంచాయతీ కార్యదర్శి మాత్రం ఎవరికి సమాచారం ఇవ్వకుండా గ్రామంలో ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు మాత్రమే సమాచారం తెలిపి తూతూ మంత్రంగా గ్రామ సభ నిర్వహించరనే ఆరోపణలున్నాయి. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు పట్టుమని పదిమంది కూడా రాకపోవడమే ఇందుకు నిదర్శనమంటున్నారు..


## స్టార్.. స్టార్ .. మెగాస్టార్

**షాద్ నగర్‌లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు**

**షాద్ నగర్ చిరంజీవి తాలూకా అభిమాన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ**

**అధ్యక్షుడు జై శ్రీహరి రాజు, మరియు అభిమానుల ఆధ్వర్యంలో సంబరాలు**




సినీ కలమాతల్లి ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచిపోయే సినిమాలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పాటు చేసుకున్న మెగాస్టార్ సుప్రీం హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. షాద్ నగర్ తాలూకా చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో చిరంజీవి 71 పుట్టిన రోజు వేడుక స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఘనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి పేరిట బర్త్ డే కేక్ ఏర్పాటు చేసి అభిమానులు కట్ చేశారు. అధ్యక్షులు జే శ్రీహరి రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిమానులు ఈ కార్యక్రమాలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం రోగులకు పాలు పండ్లు బ్రెడ్ ఉచితంగా పంపిణీ చేశారు. అధ్యక్షులు జే శ్రీహరి రాజు మాట్లాడుతూ.. చలనచిత్ర రంగంలో అగ్రనటుల్లోనే మెగాస్టార్ గా సుప్రీం హీరోగా పేరుగాంచి బాలీవుడ్ టాలీవుడ్ రంగాలలో సినిమాలు తీసి విజయవంతంగా పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి నృత్యాలలో దేశంలోని ఒక ప్రత్యేక పేరు తెచ్చుకున్నారని గిన్నిస్ రికార్డు సృష్టించారని ఈ సందర్భంగా శ్రీహరి రాజు మీడియాకు వివరించారు. మెగాస్టార్ చిరంజీవి అభిమానులుగా ప్రతి సంవత్సరం పుట్టినరోజు పండుగలు ఇలాగే ఆనందంగా సంతోషంగా జరుపుకుంటామని అన్నారు. మెగాస్టార్ జన్మదిన సంబరాలలో చిరంజీవి తాలూకా అభిమాన సంఘం అధ్యక్షుడు జే.శ్రీహరి రాజు, ఆశన్న గారి భుజంగారెడ్డి, ఎం. బిక్షపతి, ఆర్ఎన్. రవీందర్, వై పరమేశ్వర్, ఏ శ్రీనివాస్ గౌడ్, పి బాలరాజు, బి శ్రీనివాస్, సి ఉదయ్, బి యాదయ్య, శేఖర్, శ్రీను పర్వేజ్ పి వేణు, ఏ యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో పనుల జాతరతో ప్రగతి పరుగులు..

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **అన్నారం పనుల జాతర కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
- **అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన**







గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి పథంలో పరుగులు పెట్టనున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం గల సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా ఫరూక్ నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనుల జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సామూహిక ఇంకుడు గుంతను ప్రారంభించారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను, వందరోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, నిధుల ఆటంకాలు ఎన్ని ఎదురైన వాటన్నింటిని అధిగమిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత ప్రమాణాలను పట్టించుకోలేదని, అందువల్లే అనిత కాలంలోనే ప్రాజెక్టు కుంగిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమంలో జీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి



**సదాశివపేట ఆగస్టు 22 తెలుగు వెలుగు ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సదాశివపేట మండలంలోని ముబారక్ పూర్ బి గ్రామంలో గ్రామ పంచాయతీ భావన శంకుస్థాపన కార్యక్రమం టి జీఐఐసి చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు , సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, సంగారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రాములు, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ప్రభు, పంచాయతీ రాజ్ ఈఈ, దీప్తి, ఎంపీడీవో, ఎంపీ ఓ, ఏఈపిఆర్ మిగతా అఫీషియల్స్, ముబారక్పూర్ నాయకులు రవి, ఆంజనేయులు మరియు మిగతా గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సమాజంలో చేసిన మంచి పనులే శాశ్వతం

**● రాజకీయాలకు అతీతంగా భవాని మాత దేవాలయం అభివృద్ధి చేద్దాం ● అందరిలా పీడించి పిప్పి చేయను.. ఎమ్మెల్యే శంకర్ సంచలన కామెంట్స్ ● ఎలికట్ట భవానీ మాత ఆలయ అభివృద్ధికి కలిసి రండి ● ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, గ్రామస్తులతో సమావేశం ● విరాళాలను ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్ ● రూ. 21 లక్షలు స్వచ్ఛందంగా ప్రకటించిన దాతలు, భక్తులు ● కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రకటన**

సమాజం కోసం చేసిన మంచి పనులే జీవితంలో చివరకు చిరస్థాయిగా నిలబడతాయని సొంత స్వార్థం మానుకొని కొంత సమాజం కోసం వెచ్చించాలని అందరిని కాపాడే ఆ మహాతల్లి ఎలికట్ట భవాని మాత ఆలయ అభివృద్ధి కోసం భక్తులు పాటుపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట భవాని మాత ప్రాచీన దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన నేపథ్యంలో భక్తులు కూడా మరింత కానుకలు విరాళాలు ఆలయానికి సమర్పిస్తే కనీవిని ఎరుగని రీతిలో ఈ ఆలయం ఈ ప్రాంతం రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఎలికట్ట భవాని మాత దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులతోపాటు పుర ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు తదితర కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు అభివృద్ధి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన పిలుపుమేరకు వేదికపైనే



కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆయన దారిలోనే కొందుర్గు సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి 2 లక్షలు మరికొందరు రెండు లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మొత్తం 21 లక్షల రూపాయలు అభివృద్ధి కమిటీ సమావేశంలో దాతలు ప్రకటించడం విశేషం. దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మనిషికి ఏదీ శాశ్వతం కాదని పోయేటప్పుడు ఏది వెంట రాదని వేదాంత ధోరణితో మాట్లాడారు. ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక చింతన అలవాటు పడాలని అన్నారు. ప్రతి ఒక్కరు నీతి నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించాలని సమాజం మెచ్చే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కొట్టదనే చందంగా ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈనాడు ఈ సమావేశం జరుగుతోందని అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందితే ఆలయంతో పాటు ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు.

**ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంతోమంది వ్యాపార రీత్యా తాపనులు చేసుకుంటూ వారి లాభాల్లో లేదా వ్యాపారాల్లో తనకు డబ్బులు ఇవ్వడానికి చాలామంది వస్తున్నారని అలాంటి వారి డబ్బులను తిరస్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ధైర్యంగా ప్రకటించడం విశేషం. ఎవరు కొందరు తనకు నెలకు లక్ష రూపాయలు ఇస్తామని వచ్చారని దానిని తిరస్కరించాలని ఆ డబ్బులేవు మంచి పనులకు












మీ ప్రాంతంలో వినియోగించాలని పంపించినట్లు తెలిపారు. అధికారం హోదా పదవులు శాశ్వతం కాదని మనం చేసే మంచి పనులు మంచి నిర్ణయాలు మనం ఎల్లకాలం కాపాడతాయని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తాను గెలిచాక ఏ ఒక్క కంపెనీ నుండి డబ్బులు ఇస్తామని చెప్పిన ఒప్పుకోలేదని, ఖర్చులకు మరికొందరు ఇస్తామని ఇంటి చుట్టూ తిరిగినా తిరిగి పంపించామని ఇవ్వ అవసరాల కోసం వారు చేసే తప్పుల్లో తనను భాగస్వాములుగా చేసినందుకు వస్తుంటారని అలాంటి వారిని పంపించేస్తానని ఎమ్మెల్యే శంకర్ ఎంతో ధైర్యంగా నిజాయితీగా ప్రకటించారు. తాను ఎమ్మెల్యేగా ఉండి ఏ కంపెనీ వారి వద్ద ముక్కుపిండి వసూలు చేయలేదని, అందరిలా పీడించితిని మనస్తత్వం నాది కాదని దేవుడు కూడా అది మెచ్చడని బ్రతికినన్ని దినాలు తనకు నిజాయితీగా నిబద్ధతగా బతకాలని ఉందని అన్నారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు విన్నాక అక్కడ ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎంతో ధైర్యంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే విషయాలు విని పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. కొందరు కంపెనీల యజమానులను పీడించి పిప్పి చేసి తిన్నారని తనది ఆ నైజం కాదంటూ ప్రకటించారు. వసూళ్లకు తాను వ్యతిరేకినని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త నాగిళ్ల గోపాల్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విశాలా శ్రావణ్ రెడ్డి, జర్నలిస్టు కేపీ, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, పీనమని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి విశాల, అగనూర్ విశాల కృష్ణవేణి లతా శ్రీశైలం గౌడ్, అరుంధతి రెడ్డి ఇంకా తదితరులు విరాళాలు ప్రకటించారు. అదేవిధంగా ఏలికట్ట శివారులోని ఆయా పరిశ్రమల యజమానులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి త్వరలో అమ్మవారి దేవాలయానికి అభివృద్ధి విరాళాలు ఇస్తామని ప్రకటించడం విశేషం. అయితే ఎమ్మెల్యే మాత్రం ఏ కంపెనీ వారు తనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని సభలో చెప్పడం గమనార్హం. ఈ కార్యక్రమంలో అంబా భవాని మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజు మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అంగనూరు విశాల విశ్వం లత శ్రీ శ్రీశైలం గౌడ్ కృష్ణవేణి నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా రఘునాయక్ చెంది తిరుపతి రెడ్డి అంజయ్య గౌడ్ శ్రీను నాయక్ ముబారక్ అలీ ఖాన్ ఖదీర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ట్యాంక్ బండ్ పై షోయబుల్లాఖాన్ విగ్రహం పెట్టాలి..

**జర్నలిస్ట్ కేపీ డిమాండ్..**

**షాద్ నగర్‌లో ఏర్పాటుకు తాను సిద్ధమని ప్రకటన..**

**షాద్ నగర్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ కు ఘన నివాళి**

**టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ నేతృత్వంలో ఘన నివాళి**

నిజాంపై అక్షర పోరాటం చేసి తన రెండు చేతులను పోగొట్టుకున్న మహనీయుడు, ఆదర్శాల కోసం విలువైన ప్రాణాలను అర్పించి జర్నలిస్టులకు ఆదర్శ ప్రాయుడైన షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ట్యాంకుబండు మీద ఏర్పాటు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) డిమాండ్ చేశారు. షాద్ నగర్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థలాన్ని కేటాయిస్తే తన సొంత ఖర్చుతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిజాం పోరాట యోధుడు, జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతిని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణ కూడలిపై షాద్ నగర్ టిడబ్ల్యూజేఎఫ్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ ఆధ్వర్యంలోస్థానిక జర్నలిస్టులు ఘన నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ అక్షర పోరాటం చేసిన షోయబుల్లాఖాన్ జర్నలిస్టులకు ఆదర్శమని ప్రశంసించారు. అలాంటి మహనీయుడికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ చరిత్రలో గుర్తుంచుకోవలసిన జర్నలిస్టులు కొందరే ఉన్నారని అలాంటి వారిలో షోయబుల్లాఖాన్ ముందువరుసలో ఉంటారని ప్రశంసించారు. ఆయన ఆదర్శంగా ప్రతి జర్నలిస్టు నిజాయితీగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వం నుంచి










ప్రజలను కాపాడేందుకు తన రెండు చేతులను పోగొట్టుకున్న షోయబుల్లాఖాన్ ను చరిత్ర ఇప్పటికీ మర్చిపోతున్నారనీ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, కస్తూరి రంగనాథ్, నరసింహారెడ్డి, అప్సర్, సురేష్, రాకేష్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, జగన్, మహేష్, బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారికి మురమురాల లడ్డులతో అలంకరణ..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ లో గల శ్రీ భ్రమరాంబ సమేత శివాలయంలో శ్రావణ మాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని ముర్మొరల లడ్డూలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

## ఘనంగా వస్త్ర వ్యాపారవేత్త సత్తిరెడ్డి జన్మదిన వేడుక

**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆధ్యాత్మిక,సమాజ సేవా కార్యక్రమాలతో ప్రముఖ ధనలక్ష్మి వస్త్ర వ్యాపార అధినేత సత్తి సత్తిరెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసించారు.శుక్రవారం అభిమానులు, బంధుమిత్రుల ఆనంద కోలహాల మధ్య సత్తిరెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు.సత్తిరెడ్డి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, సత్తిరెడ్డి జన్మదిన సందర్భంగా స్నేహుతులు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్లో గల పురాతన రామాలయ నిర్వహణలో సత్తిరెడ్డి అందిస్తున్న పలువురు సేవలను కొనియాడారు.వర్తక సంఘం మాజీ కార్యదర్శి మల్లిడి గోవింద రెడ్డి, పులగం శ్రీనివాస రెడ్డి,సత్తి శ్రీనివాసరెడ్డి, వెలగల రామకృష్ణారెడ్డి, హనామాల సత్తిబాబు,గొలుగూరి రామారెడ్డి, మల్లిడి కోదండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పన్నుల జాతరలో ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంతకై కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రభు చేతుల మీదుగా భూమి పూజ

**సదాశివపేట ఆగస్టు 22 తెలుగు వెలుగు ప్రతినిది:** మండలంలోని వెల్టూరు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పన్నుల జాతరలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంతకై కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రభు చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రభుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినపథకాలనునెరవేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని పథకాలను చేపట్టడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, గ్రామ సెక్రెటరీ అనిల్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్,సామెల్, మల్లన్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇదిగో తెల్ల చీర..
# ఇదిగో మల్లెపూలు..













**● అదిగో మళ్ళీ కేపీ పాట... ● కొత్త మ్యూజిక్ చానెల్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ● ఇదిగో తెల్ల చీర పాటలు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ● హాజరైన షాద్ నగర్ ప్రముఖులు.. జర్నలిస్టులు.. ● అంగరంగ వైభవంగా మొబైల్ అడ్డాలో ఛానల్, పాట ఆవిష్కరణ కార్యక్రమం ● కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల ● విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి..**


ఇదిగో తెల్ల చీర.. ఇదిగో మల్లెపూలు.. అంటూ 80వ దశకంలో సూపర్ స్టార్ కృష్ణ, అందాలనేటి జయప్రద చేసిన సందడిని.. వేసిన చిందులను ఎవరు మర్చిపోరు.. అద్భుతమైన ఆ పాటను మరోసారి గుర్తుకు చేస్తూ జర్నలిస్ట్ కేపీ, కళాకారిణి ప్రశాంతితో కలిసి చిందులు వేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల, విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేపీ మ్యూజిక్ ఛానల్ ను ప్రారంభించగా, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఇదిగో తెల్ల చీర పాటను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బాలరాజు గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి, సంజీవ్ కుమార్, ఎల్. రమేష్ కుమార్, రాఘవేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, సాయి, రాకేష్ తదితర జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నారు. **మంచి కళాకారులు కేపి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..** పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నప్పటికీ భిన్న రంగాలలో సత్తా చాటుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా జర్నలిస్టు కేపీ వెలుగొందుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. ఒకప్పుడు జనాధరణ పొందిన పాటలను ఎంచుకొని చక్కని ప్రదర్శనతో నేటి తరాలకు అప్పటి సాహిత్యాన్ని ఇప్పటి యువతకు అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కళాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కళాకారులను ప్రోత్సహించే విధంగా కొన్ని ఆలోచనలు ఉన్నాయని, వాటిని త్వరలోనే ఆవిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సినిమా రంగంలో కేపీని చూసే విధంగా **తనకు ఆలోచన ఉందని ప్రకటించారు. నవ్వులే.. నవ్వులు** తెల్ల చీర, మల్లెపూలు పాట వీక్షించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాట గురించి ప్రస్తావిస్తూ తెల్లచీర మల్లెపూలు అంటూ చలోక్తులు విసిరారు. ఈ పాట చూశాక అందరూ సంతోషంగా వెళ్లాలని చెప్పడంతో నవ్వులు పూశాయి. ఇలాంటి సినీ సంబంధిత కార్యక్రమాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలను తప్పకుండా వీక్షించాలని, కేపీ న్యూస్ ఛానల్ ఒక కొత్త కోణంలో







ముందుకు వెళుతుందని తాను ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. **సినిమా చూసిన అనుభూతి కలిగింది : మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి..** జర్నలిస్ట్ కేపీ విడుదల చేసిన పాట చూస్తుంటే ఒక సినిమా చూసిన అనుభూతిని పొందానని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. కేపీ కొత్త పాటను ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడుతూ కళ మీద ఉన్న ప్రేమతో రూపాయి వెను రాకపోయినా ఇలాంటి పాటలను రూపొందించడానికి ఖర్చు పెట్టీ విడుదల చేస్తూ తనలో ఉన్న కళాకారుడిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్న కెపి అభినందనీయడని అన్నారు. కళా రంగాన్ని ఒక ఫ్యాషన్ గా భావించి ఖర్చుకు వెనకాడకుండా చక్కగా చిత్రీకరించడం తనని ఎంతో ఆకర్షించిందని అన్నారు. కళాకారుడికి ఉండవలసిన లక్షణాలన్నీ కేపీకి ఉన్నాయని, ఇది అభినందనీయమని అన్నారు. అతనికి అడుగడుగునా సహకరిస్తున్న జర్నలిస్టులను ఆయన అభినందించారు. కేపీ మ్యూజిక్ ఛానల్ ద్వారా మొదటి పాటను ఆవిష్కరించే అవకాశం కలిగించినందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. **కెపి అన్న అందరికీ ఆదర్శం.. : మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల..** జీవితంలో ఏదో ఒకటి సాధించాలని కోరిక అందరికీ ఉంటుంది.. కానీ పరిస్థితుల



కారణంగా ముందుకు వెళ్లలేము.. అలాంటి వారికి ధైర్యాన్ని ఇచ్చి ఆదర్శంగా నిలబడే విధంగా కేపీ అన్న అడుగులు ముందుకు పడుతున్నాయని, అభినందనీయమని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల అన్నారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పాటకు సంబంధించిన కొరియోగ్రఫీ కూడా అద్భుతంగా ఉందని ఆమె ప్రశంసించారు. ఇలాగే ధైర్యంగా ముందడుగు వేస్తూ మాలాంటి వారందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. కొత్త మ్యూజిక్ ఛానల్ ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. **నా అభిమాన హీరో పాట సంతోషాన్ని ఇచ్చింది.. కాంగ్రెస్ నేత తాండ్ర శ్రవణ్ రెడ్డి** నేను ఎంతగానో అభిమానించే హీరో కృష్ణ గారి పాటను కేపీ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర శ్రవణ్ రెడ్డి అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ అంటే మంచి మనసుకు నిదర్శనం అని, మంచి మనసున్న అలాంటి హీరో పాటను అంతే మంచి మనసున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డితో విడుదల చేయించడం సంతోషకరమని అన్నారు. హీరో కృష్ణ లాగే ధైర్యంగా ముందు అడుగు వేసే కెపి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. **కేపీలో హీరోలే కనిపిస్తున్నారు.. మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్** గతంలో ఎన్టీ రామారావు పాట చేసినా, ఇప్పుడు కృష్ణ గారి పాట చేసిన ఆ నటులే కళ్ళకు కనిపించేలా చక్కని ప్రదర్శనతో కేపీ ఆకట్టుకున్నారని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుగా, నటుడిగా, గాయకుడిగా భిన్న రంగాలలో రాణిస్తూ తన ప్రత్యేకతను చాటుతున్నారని అభినందించారు. ఇలా చేయడం అందరివల్ల సాధ్యం కాదని ఇది కేపీ లాంటి కొందరికే సాధ్యమని ఆయన అన్నారు. పాట చిత్రీకరణ అద్భుతంగా ఉందని కొనియాడారు. **హేళన చేసిన వారే వాహ్వా అంటున్నారు.. మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి..** పాటలు పాడడం, నృత్యాలు చేయడం మొదటి నుంచి తన అభిరుచిగా మార్చుకున్న కేపీ గతంలో పాటలు పాడుతుంటే హేళన చేసిన వారే ఇప్పుడు వాహ్వా అనే రీతికి కేపీ ఎదిగారని ప్రశంసించారు. కళాకారుడిగా తనతో పాటు ఉద్యమంలో కూడా పాలుపంచుకుంటున్న కేపీ కళా రంగంలో ఇంతింతై ఎదగడం తనకు సంతోషాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, మోహన్ రెడ్డి, రంగనాథ్, రాఘవేంద్ర గౌడ్, లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, బూర్గుల రమేష్, ఎస్బి బాలు, రాకేష్, రవితేజ, నరేందర్, దర్శనం శంకర్, జగన్, ప్రవీణ్ యాదవ్, నాయకులు బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడెం అశోక్, మధురపురం శ్రీనివాస్, శీను నాయక్, చిలకమర్రి రవీందర్ రెడ్డి, జాంగారీ రవి, కత్తి చంద్రశేఖరప్ప, మొబైల్ అడ్డా నిర్వాహకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

---

# నికార్సైన జర్నలిజమే సమాజానికి అవసరం

**నిజాం దొరల పాలిట నిప్పుకణం**
**షోయబ్ ఉల్లాఖాన్**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం**
**నాయకులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

తన అక్షర పోరాటంతో నిజాం దొరలపాలిట నిప్పుకణంగా మారి జర్నలిస్టుల గౌరవాన్ని పెంచిన మహోన్నత వ్యక్తి షోయబ్ ఉల్లా ఖాన్ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షోయబ్ ఉల్లా ఖాన్ 77వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన శుక్రవారం పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా టీ డబ్ల్యూ నాయకులతో కలసి షోయబుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేసేందుకు ఆయన చేసిన పోరాటం మరపురానిదని అన్నారు. అదేవిధంగా నిజాం పాలనలో జరిగిన అన్యాయాలను, అకృత్యాలను ధైర్యంగా ఎదిరించి పోరాడాడని కొనియాడారు. చివరికి రజాకారుల చేతిలో తన ప్రాణాలను పోగొట్టుకున్న త్యాగశీలిగని ప్రశంసించారు. నేటి సమాజంలో వార్తల ద్వారా చైతన్యం తీసుకురావాలనుకుంటున్న జర్నలిస్టులు ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆదర్శ మార్గంలో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. నికార్సైన జర్నలిజమే సమాజానికి




అవసరం ఉందన్నారు. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రతిబింబించాలని వాస్తవాలు రాసినప్పుడు కొందరికి బాధ కలగవచ్చని కానీ అది తాత్కాలికమే అన్నారు. వాస్తవాలు తెలిస్తే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, వాస్తవాలు రాస్తే కక్షలకు దిగడం సరికాదన్నారు. షాద్ నగర్ లో ప్రస్తుతం మీడియాపరంగా మంచి వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పీ రఘునాయక్ మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెకచేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని రఘు కొనియాడారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గర్తుచేసుకుంటూనే ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రేయబుల్లా ఖాన్ సేవలు స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నివాళి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, రంగనాథ్, సంజీవ్ కుమార్, సురేష్, రాఘవేందర్ గౌడ్, రాకేష్, నరసింహారెడ్డి, నరేష్, బూర్గుల రమేష్, సాయినాథ్ రెడ్డి, రవితేజ, జగన్, బాలు, దర్శనం శంకర్, నరేందర్ , అప్సర్ ఏ6, కాంగ్రెస్ నాయకులు తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, వెంకటరామ్ రెడ్డి, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, మహమ్మద్ ఇబ్రహీ, రాయికల్ శ్రీనివాస్, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్, తదితరులు పాల్గొన్నారు..

---

# భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



పట్టణంలోని శాంతినగర్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రావణ మాస పూజలు ముగిశాయి. ప్రతి శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు, అలాగే కుంకుమార్చన కొనసాగించారు. **వాసవి మాతకు కాసులపేరు బహుకరణ** శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి సుమారు రూ.18 వేల విలువైన కాసులపేరు, కళ్ళను దండు శ్రీనివాసులు మరియు వారి ధర్మపత్ని శ్రీమతి దండు శ్రీలత (శిరీష) దంపతులు బహూకరించారు. ఈ సందర్భంగా దండు శరత్ బాబు అన్న గారికి, దండు శ్రీనివాసులు, శ్రీలత మరియు వారి కుటుంబ సభ్యులందరికీ పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆర్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా గారు తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులు, ఆయురారోగ్యాలు ఉండాలని శ్రీనివాసులు గుప్తా గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గబ్బుల శ్రీలత, ప్రధాన కార్యదర్శి ఆగిరు ఉమా, కోశాధికారి శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాసులు గుప్తా, కార్యవర్గం, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్‌గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ













**మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**

**నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగు కు ప్రత్యేక శ్రద్ధ**

**సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా**

**కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం ఆగస్టు 22**, ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు.వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు. **సింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్ గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ** త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హోటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్ట్లలో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. **రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి:** మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలో ని వివిధ గ్రామాలలోరూ. 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి.2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో ఆదనపు తరగతి గదులు మరియు ప్రహారీ గోడ నిర్మాణం.43 లక్షలతో కళాశాలలో మౌళిక సదుపాయాలు98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం.57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు,37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం42 కోట్లతో తాటిపల్లి-మక్తక్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం,17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

---

## నిజాంబాద్‌లో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్లకు సన్మానం...



**సదాశివపేట ఆగస్టు 22. తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రపంచ ఫోటోగ్రఫీదినోత్సవాన్ని పురస్కరించు కొని నిజాంబాద్ లోజి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ15 వ వార్షికోత్సవం కోసం సందర్భంగా అధ్యక్షులు శ్రీమతి లీల నరేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధజిల్లాల80 మంది ఫోటోగ్రాఫర్ల పిఎస్టి లు మహిళ ఆల్బమ్ డిజైనర్లు లకు.సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు. మరియు రాష్ట్ర ఫోటోగ్రఫీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్. లు హాజరై వారు మాట్లాడారు జిఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా శ్రీమతి లీలా నరేష్ బాబు ఎన్నో సమాజ సేవ కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. 15 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు. మహిళా దినోత్సవ వేడుకలు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ. ఉద్యోగంలో నైపుణ్యత కలవారికి. ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు తదితర సేవా కార్యక్రమంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జి ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీమతి లీలా నరేష్ బాబును అభినందించారు. సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ పీఎస్టీలు. మహిళ ఆల్బమ్ డిజైనర్లు. సంగారెడ్డి నుండి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు. కోశాధికారి పుట్టి బాలరాజ్. లహరి శ్రీకాంత్. రాజేశ్వరి సతీష్. నాగమణి. శ్రావణి. స్వాతి నర్సింలు శ్రీదేవి లకు సన్మానించారు. రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి. జి ఆర్ ఫౌండేషన్ అడ్వైజర్ మోహన్. ప్రధాన కార్యదర్శి లింగమూర్తి. తదితర సభ్యులు ఆయా జిల్లాల పి ఎస్ టి లు పాల్గొన్నారు.



---

## రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ఆధునికరించి ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 22 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో ఉన్న ఆర్.ఐ. స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రత్యేక దృష్టి సారించి వాటిని ఆధునికరించడం జరిగిందని ఎస్పీతెలియజేశారు. ఈ స్టోర్‌లు సిబ్బందికి అందించే కిట్స్, విధి నిర్వహణలో వినియోగించే కిట్స్, టెంట్స్ మరియు క్రీడా సామాగ్రిని సురక్షితంగా భద్రపరచడానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు.మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ఆధునికరించడం వలన జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలకు కావలసిన అన్నిరకాల విడిభాగాలను భద్రపరచడమే కాకుండా, పూర్తి స్థాయి వర్క్‌షాప్‌గా కూడా తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. అనుభవజ్ఞులు, వృత్తిరిత్య నైపుణ్యం గల సిబ్బంది వాహనాలను సకాలంలో మరమ్మత్తు చేయగలుగుతారన్నారు. ఈ స్టోర్ లను నీట్ గా మెయింటెన్ చేస్తూ సిబ్బందికి అందించవలసిన కిట్ ఆర్టికల్స్ సకాలంలో అందించే విధంగా చూడాలని, మోటర్ వెహికల్ సంబంధించి (నూతన, పురాతన) విడిభాగాలను జాగ్రత్తగా భద్రపరచలాని అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎ.ఆర్. డి.ఎస్.పి. నరేందర్, ఆర్.ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, శ్రీనివాస్‌రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



---

## మణిద్వీప వర్ణనం.. శివనామ స్మరణం..

**శ్రీ శైవ క్షేత్ర వనితాశక్తి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శివ సహస్రనామ పారాయణం..**

**మన్నెగూడ వేదికగా ఆధ్యాత్మిక వేడుక..**

**భారీగా హాజరైన షాద్ నగర్ ఆర్యవైశ్య మహిళలు**



ఓవైపు మణిద్వీప వర్ణన పూజ.. మరోవైపు శివ సహస్రనామ పారాయణం.. ఇక్కడ చూసిన ఆధ్యాత్మిక వాతావరణం.. భక్తిశ్రద్ధలతో మహిళా మణుల దైవ నామ స్మరణంతో మన్నెగూడ గ్రామం ఆధ్యాత్మిక ప్రపంచాన్ని ఆవిష్కరించింది. శ్రీ శివ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ధర్మో రక్షతి రక్షతః ట్రస్ట్, వాసవి ఇంటర్నేషనల్ పరివార్, మహిళా విభాగ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 5,116 మంది మహిళలతో ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు, భారత ధర్మ దేవత, పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి వారి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మణిద్వీప వర్ణన పూజ, శివ సహస్రనామ పారాయణం భక్తులను ఎంతగానో అలరించాయి. వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఆర్యవైశ్య మహిళలు సరాపు అనంతలక్ష్మి, పెండ్యాల సరస్వతి, పలబట్ల హేమలత, పలపట్ల శ్రీదేవి, రేచింతల పద్మ, చంద్రిక, బండారు చంద్రకళ, దేవినేని శ్రీదేవి, లక్ష్మి, సంధ్యారాణి, గిరిజారాణి పాల్గొన్నారు..

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి




**వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**


**డీజే సౌండ్లకు నిషేధం - భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలి... జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 22 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో,మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.కలెక్టర్ ప్రత్యేకంగా పేర్కొంటూ,పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి విధుల్లో జాగ్రత్తగా పాల్గొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగింపుకు జిబిఆర్ విద్యాసంస్థలకు నోటీసు




**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ లో భాగమైన జిబిఆర్ విద్యా సంస్థలకు అనపర్తి - దుప్పలపూడి ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్టు రీ సర్వేలో వెల్లడైన సందర్భంగా తొలగించాలని నోటీసులు జారీ చేసినట్టు తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో మంద రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రీ సర్వేలో గుర్తించిన ఆక్రమణలను స్వచ్ఛందంగా ఏడు రోజుల్లో తొలగించాలని జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్, ప్రిన్సిపల్, వివిధ విభాగాలకు చెందిన వారికి నోటీసులు అందజేసినట్లు తాహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి చెప్పారు.సానుకూలంగా స్పందించి ఆక్రమణలు వెంటనే తొలగించాలని కానీ పక్షంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి ఆర్ అండ్ బి రోడ్డు క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని తాహసిల్దార్, ఎంపిడిఓ తెలిపారు.

# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో..వైద్యుల నిర్లక్ష్యం









**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ ఆగస్టు 22 తెలుగు వెలుగు ప్రతినిధి:** జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ సాయి భవాని పట్ల గైనకాలజిస్ట్ డాక్టర్ తస్లీమ్ దురుసు ప్రవర్తన పట్ల వచ్చిన వార్త కథనాలకు సందర్శించిన డిసిహెచ్ఎస్ఓ సంగారెడ్డిజోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్లు అందరూ సెలవుల్లో.. లేదంటే రిజైన్ చేస్తామని బెదిరింపులు... గర్భిణీ స్త్రీ పట్ల గైనకాలజిస్ట్ డాక్టర్ తస్లీమ్ దురుసు ప్రవర్తన పై ఆరా..సంగారెడ్డి ఆసుపత్రికి స్టిచెస్ వేస్తాం అని గర్భిణీ స్త్రీ సాయి భవానిని శనివారం ఆస్పత్రికి వచ్చి నాకు కాల్ చేయండి నేను చేయిస్తా అని హామీ.. నాకు న్యాయం చేసే వరకు..చావనైనా చేస్తా..! కానీ పోరాటం తప్పదుడాక్టర్లందరూ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సమయపాలన పాటించాలి..ఈ సమస్యపై తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తా..పూర్తి విచారణ అనంతరం సంబంధిత వైద్యులపై చర్యలు తప్పవు..వైద్యుల వైపే మొగ్గు చూపినట్లు డిసి హెచ్ఎస్ఓ తీరు కనబడుతోంది.డిసిహెచ్ఎస్ఓ సంగారెడ్డి సంగారెడ్డి జిల్లాజోగిపేట పట్టణానికి చెందిన 7 నెలల గర్భిణీ స్త్రీ సాయి భవాని పట్ల గైనకాలజిస్ట్ వైద్యురాలు తస్లీమ్ గురువారం బూతు మాటలతో దురుసుగా ప్రవర్తించడం పట్ల ఆ దుర్ఘటన శుక్రవారం పలు పత్రిక,టీవీ చానళ్లలో రావడంతో తోటి మహిళలు,ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు పట్టణ ప్రజలు ఆ వైద్యురాలిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం శుక్రవారం డిసిహెచ్ఎస్ఓ డాక్టర్ సంగారెడ్డి జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ చేసినట్లు లేదు.ముందస్తుగా జోగిపేట పీడియాట్రిక్ డాక్టర్ అశోక్ లీవ్ లో ఉన్నారు. ఆయనకు సందేశమిచ్చి అందరు వైద్యులు అందుబాటులో ఉండాలని నేను తనిఖీకి వస్తున్నానని సమాచారం ఇచ్చారు. ఆ సమాచారాన్ని డాక్టర్ అశోక్ జోగిపేట గవర్నమెంట్ హాస్పిటల్ ప్రెస్ గ్రూపులో పెట్టారు. పాత్రికేయ మిత్రులంతా అలెర్ట్ అయ్యారు. అంతలోని ఆ గ్రూపులో నుండి ఆ మెసేజ్ ని ఆ వైద్యుడు డిలీట్ చేశాడు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడు అన్న పెద్దల మాట ఈ ఘటనలో నిజమేమో అని చెప్పుకోవచ్చు. డాక్టర్ అశోక్ ఆ సమాచారం గ్రూపులో పెట్టకపోతే ప్రతి వాళ్లకు ఏమీ తెలిసేది కాదు. జిల్లా నుండి వచ్చిన అధికారి డాక్టర్ సంగారెడ్డి ఏదో ఒక రిపోర్ట్ ఉన్నతాధికారులకు సమర్పించేవాడని పట్టణ ప్రజలతో పాటు ఆసుపత్రిలోని రోగులు సైతం వారి గళాన్ని గట్టిగా విప్పారు. నిత్యం అందుబాటులో ఉండని వైద్యులు జిల్లా అధికారి తనిఖీ కి రాగానే వారానికి ఒకసారి వచ్చే డాక్టర్లు అంతా ప్రత్యక్షం అయ్యారు.గర్భిణీ స్త్రీ సాయి భవాని తన భర్తతో ఆసుపత్రికి వచ్చింది. బాధితురాలి నుండి జిల్లా అధికారి పూర్తి సమాచారాన్ని అడగగా..బాధితురాలు సాయి భవాని జరిగిన పూర్తి విషయాన్ని క్లుప్తంగా వివరించడంతో జిల్లా అధికారే షాక్ అయ్యారు.అనంతరం మీడియాతో డాక్టర్ సంగారెడ్డి మాట్లాడారు.గర్భిణీ స్త్రీ సాయి భవాని పట్ల,అలాగే ఈ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలతో సైతం గైనకాలజిస్ట్ వైద్యురాలు తస్లీమ్ ఇదే తీరు ప్రవర్తించడం జరుగుతుందని ఆసుపత్రి వర్గాలతో పాటు పేషెంట్ల నుండి నా దృష్టికి వచ్చాయి అన్నారు. వైద్యులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని అన్నారు.మధ్యాహ్నం 12 గంటలకే వెళ్లిపోవడం పట్ల వైద్యులపై సీరియస్ అయ్యారు.ఇది స్వయాన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆసుపత్రి ఇక్కడ ఇలా జరగడం వైద్యుల నిర్లక్ష్య తీరు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీ సాయి భవానికి శనివారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి రావాలని సూచించారు.వచ్చి నాకు ఫోన్ చేస్తే ఈ చిన్న సమస్య ప్రత్యేక వైద్యుల బృందంచే గర్భసంచి కిందికి జారకుండా ఉండేలా కుట్లు వేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు కారకులైన వైద్యురాలు,అలాగే జోగిపేటలో ఏ డాక్టర్ కూడా పని చేయడంట సెలవులు పెడుతున్న విషయం సైతం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి బాధితురాలికి న్యాయం చేస్తానని.. పేషంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న వారిపై కఠినపరమైన చర్యలు తప్పవు అన్నారు.

## పనుల జాతర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె

**• పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర (పనుల ప్రారంభోత్సవం, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజ) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. నియోజకవర్గంలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, అశ్వారావుపేట మండలాల్లో పనుల జాతర 2025 కార్యక్రమం కోలాహలంగా పండుగ వాతావరణంలో జరిగింది. అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి, వినాయకపురం, మామిళ్ళవారిగూడెం, చంద్రుగొండ మండలంలోని సీతాయిగూడెం, మంగయ్యబజార్, వెంకటయ్య తండా, అన్నపురెడ్డిపల్లి మండలంలో పెద్దిరెడ్డిగూడెం, భీమునిగూడెం, మహబూబ్ నగర్, జానకిపురం, రంగాపురం, అన్నపురెడ్డిపల్లి, తొట్టి పంపు, ములకలపల్లి మండలంలో రామచంద్రాపురం, చాపరాలపల్లి, గుట్టగూడెం, మాదారం, ములకలపల్లి, జగన్నాథపురం, పాతగంగారం పంచాయతీలలో పర్యటించి సిసిరోడ్లు, క్యాటిల్ షెడ్లు, మ్యాజిక్ షాక్ ఫిట్లు, మునగ ప్లాంటేషన్లు, కల్వర్టులు బోరు మోటర్లు తదితర పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నటనలో శిఖరాగ్రాన్ని అధిరోహించిన మెగాస్టార్ చిరంజీవి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎన్టీఆర్ తర్వాత అత్యధిక ప్రేక్షక ఆదరణ పొందిన చిరంజీవి పునాది రాళ్ళు చిత్రంతో చిత్ర సీమలో అడుగుపెట్టి కెరీర్ తొలినాళ్లలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన ప్రయాణం మొదలుపెట్టారని ఎన్నో కష్టాలు, మరెన్నో సవాళ్లు, అవమానాలు ఎదురైనా ఎక్కడా కృంగి పోకుండా, లక్ష్య సాధనకై పిడికిలి బిగించి,అకుంఠిత దీక్షతో, పట్టువిడవకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని పునాది రాళ్ళు చిత్రంతో చిత్ర సీమలో అడుగుపెట్టిన చిరంజీవి, కెరీర్ తొలినాళ్లలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తన ప్రయాణం మొదలుపెట్టారని,ఎన్నో కష్టాలు మరెన్నో సవాళ్లు, అవమానాలు ఎదురైనా ఎక్కడా కృంగిపోకుండా, లక్ష్య సాధనకై పిడికిలి బిగించి, అకుంఠిత దీక్షతో, పట్టువిడవకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని నటనలో శిఖరాగ్రాన్ని అధిరోహించారని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా రంగంపేట మండలం దొడ్డిగుంటలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్,ఉచిత నేత్ర వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరం ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.అనంతరం రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చవితి తర్వాత మిథున్ రెడ్డితో మాజీ సిఎం జగన్ ములాఖాత్ : మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తో వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో ములాఖాత్ అవుతారని అనపర్తి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే "సత్తి" అనపర్తి వైసిపి కార్యాలయంలో రంగంపేట మండల నేతలు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండే అవకాశం ఉందని ఆ పర్యటనకు అనపర్తి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ఇంకా పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల దశాబ్ధ కాల వాంఛ పదిరోజుల్లో ఫైట్ : మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** దశాబ్దాల కాల ప్రజల వాంఛ అనపర్తి - కొమరిపాలెం రోడ్డును కూటమి ప్రభుత్వ పాలనలో పది రోజుల్లో విధ్వంసం చేయడం జరిగిందని,రోడ్డు ఆర్చ్ లు, రంగుల మార్పుపై చూపిన శ్రద్ధ రోడ్డు బాగోగులపై చూపించలేదని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.శుక్రవారం ధ్వంసమైన అనపర్తి - కొమరిపాలెం రోడ్డును మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కొప్పవరం ప్రజా ప్రతినిధులు, పలువురు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కొమరిపాలెం అనపర్తి కొప్పవరం గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గురించి దశాబ్దాలుగా ఆశించారని వైసీపీ అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యునిగా ఉండగా ఈ రోడ్డును మూడు కోట్ల రూపాయలతో వేయించడం జరిగిందని అన్నారు.కొప్పవరం గ్రామంలో ప్రైవేట్ లేఅవుట్ వేయడం ఈ లేఅవుట్ మెరక చేయడానికి భారీ వాహనాలు విచ్చలవిడిగా తిరగడంతో రోడ్డు పాడైపోయిందని తెలిపారు.అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ రోడ్డును బాగు చేయించాలని సత్తి సూర్యనారాయణ రెడ్డి. కోరారు.ఆయనతో పాటు పార్టీ నేతలు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,సత్తి సూరారెడ్డి,తాడి సూరారెడ్డి, మల్లిడి వీర్రాఘవరెడ్డి,కర్రి సర్రెడ్డి, తాడి సోమిరెడ్డి, సత్తి శ్రీనివాస రెడ్డి,సత్తి శ్రీనివాస రెడ్డి (మెంబర్),మల్లిడి సోమిరెడ్డి తదితరులు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జాంపేట కో ఆపరేట్ బ్యాంక్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి శాఖ జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ తొమ్మిదవ వార్షికోత్సవం,జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ వందేళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శుక్రవారం సీనియర్ బ్యాంకు ఖాతాదారులను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, ఖాతాదారులు, ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే నల్లమిల్లి పరామర్శ



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**పెదపూడి మండలం సంపర ముక్తేశ్వరం లో కాకి కృష్ణమూర్తి లక్ష్మి దంపతులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు.శుక్రవారం ఇటీవల ఇంటిలో గ్యాస్ లీక్ ప్రమాదంలో గాయపడ్డ బాధితులు కాకి కృష్ణమూర్తి దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి పరామర్శించి ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే నల్లమిల్లి తో పాటు ఎన్డిఏ నేతలు ఉన్నారు.

## స్వయంకృషితో నటనలో మరింత ఎదిగి పద్మ విభూషణ్ స్థాయికి చేరుకున్న చిరంజీవి: టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్వయంకృషి తో పద్మ విభూషణ్ స్థాయికి ఎదిగిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు.చిరంజీవి 70 జన్మ దినోత్సవ వేడుకలను ఆయన అభిమానులు కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరయ్యారు. కేక్ కట్ చేశారు.అభిమానులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.రమేష్ చేతుల మీదుగా పేద వికలాంగ విద్యార్థులు 150 మందికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంకృషితో గొప్ప వ్యక్తిగా పలువురికి ఆదర్శంగా ఎదిగిన చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మోటేపల్లి రమేష్, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, ఎల్ రాజా, ప్రవీణ్ కుమార్, నలినికాంత్, ఫణి కుమార్, శివ చౌదరి, కామినేని వాసు, రంగమోహన్, పి యర్ నాయుడు, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీ రమ్య సెంటర్ వద్ద మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మెగాస్టార్ చిరంజీవి 70'వ పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ లో కూకట్పల్లి మెగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభిమానుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మెగా అభిమానులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అభిమానుల కోరిక మేరకు ఆయన కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ,"చిరంజీవి తెలుగు సినీ పరిశ్రమలో లెజెండరీ హీరో మాత్రమే కాకుండా, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు అన్నారు. ఆయన సినిమాల ద్వారా సమాజానికి అందించిన సందేశాలు, సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపే మమకారం అందరికీ ఆదర్శం హనీ కొనియాడారు. చిరంజీవి అష్టఆరోగ్యాలతో కలకాలం ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

## గోల్ మాల్ మార్వాడి గో బ్యాక్ మార్వాడి

**• మొబైల్ షాప్ నిర్వాహకుల నిరసన**

**మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు 22:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొబైల్ షాప్ నిర్వాహకులు మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి రంగంలో వ్యాపారాలు చేస్తున్న మార్వాడీలు వారి సంస్కృతిని మనపై రుద్దడంతోపాటు, నాసిరకం సరుకులను విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గల్లీలలో పెట్టే చిన్న చిన్న దుకాణాల నుంచి హోల్సేల్ వ్యాపారులు సబ్ డీలర్లు, డీలర్లు అన్ని స్థాయిల్లో వారే వ్యాపారం నిర్వహిస్తున్నారని, స్థానికులకు వ్యాపారం చేసే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడీలు నిర్వహించే దుకాణాల్లో ఏ వస్తువులు కొన్న బిల్లు ఇవ్వరని, కొన్న వస్తువు రెండు మూడు రోజుల్లో చెడిపోయినప్పటికీ స్పందించరని స్థానిక వ్యాపారులు తెలిపారు. మార్వాడీలు ఒక పథకం ప్రకారం వారి వ్యాపారులను అన్ని రంగాల్లో విస్తరింపజేసి స్థానికులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిపల్లి బోడుప్పల్ ఉప్పల్ తదితర ప్రాంతాల్లో కొత్తగా మార్వాడీలు మొబైల్ దుకాణాలు పెట్టే ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. మార్వాడీల రాకతో తెలంగాణలో కుల వృత్తులు చేసే వారి జీవితాలు సైతం ఆగమయ్యాయని, కిరాణా వ్యాపారం బంగారు నగలు మిఠాయి వ్యాపారాలు ఎలక్ట్రిక్, హార్డ్వేర్, బట్టల దుకాణాలు పూర్తిగా వారి ఆధీనంలోకి వచ్చాయని తద్వారా స్థానిక కుల వృత్తుల వారు కనిపించకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్వాడీల మోసాలు దోపిడీలపై ప్రభుత్వం స్పందించి తమకు ఉపాధి రక్షణ కల్పించాలని కోరారు.

## ట్రై సైకిళ్ల పంపిణీ

**• తెలంగాణ అమరిక తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ.**

**• ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రష్ యాదవ్.**

**మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: పర్వతాపూర్,ఆగస్టు 22:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంఘం హోటల్ ఆవరణంలోతెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిల్లు, చేతి కర్రల పంపిణీ నిర్వహించారు. తెలుగు అమెరికా సంఘం అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగానే దివ్యాంగులకు అండగా నిలవాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,పాల్గొని వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తెలంగాణ అమెరికా తెలుగు సంఘం నిర్వాహకులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో టిటిఏ ప్రతినిధులు మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

**• తెలంగాణ రాష్ట్ర కార్మిక బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**





**భీమారం ఆగస్టు 22:** తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో 12 లక్షలు వ్యయంతో అంగన్వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. నూతన అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన చేసి సకాలంలో ఈ అంగన్వాడీ కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో బస్టాండ్ లేదని భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఎమ్మెల్యేకు వివరించగానే సుముఖంగా స్పందించి విశాఖ ట్రస్ట్ ద్వారా బస్ స్టాండ్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అనంతరం స్థానికంగా ఉన్నటువంటి పొనకంటి సరస్వతి తనకు ఇల్లు లేదని నిరుపేదనని తనకు ఎవరూ లేరని మంత్రి అడగగానే వాళ్ళ ఇంటికి వెళ్లి ఇంటిని సందర్శించి హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న అధికారులకు నిజమైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించినందుకు పొడేటి రవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముందుమూల చంద్రయ్య సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మందుమూల సంతోష్ గుప్తా తండ్రి కీర్తిశేషులు మందుమూల చంద్రయ్య వార్షికం (సంవత్సరికం) సందర్భంగా సంతోష్ గుప్తా ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని చంద్రయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను అందరిని ఆత్మీయంగా పలకరించారు.

## సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్పల్లి రాందేవ్ రావు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం హాస్పిటల్ను సందర్శించి వెంకట్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుతం జరుగుతున్న చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని ఆయన వైద్యులను కోరారు. ఈ సందర్భంగా విద్యా వెంకట్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాందేవరావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలలో తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసు వద్ద డాక్టర్ పద్మవిభవిషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను టీటీడీ బోర్డు మెంబర్ బి .మహేందర్ రెడ్డి ,తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాదారం రాజలింగం,వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్ ( ఆర్కే నాయుడు) సమక్షంలో కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు నియోజకవర్గ నాయకులు యెడమ రాజేష్ , దామోదర్ రెడ్డి , సంపత్ నాయక్,సురేష్ రెడ్డి,నందగిరి సతీష్, రామలింగం, శిరీష, నిహారిక,నిఖిత తదితరులు పాల్గొని చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 25 26న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరు కావాలి



**కర్నూలు ఆగస్టు 22:-** సివిల్, ఎపిఎస్పీ కానిస్టేబుళుృగా ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 25, 26 తేదిలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు కర్నూలు జిల్లా ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ఎస్సిటి కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, ఎస్సిటి సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్థులు ఆగష్టు 25, 26 తేదిలలో కర్నూలు జిల్లా పోలీసు(కొండారెడ్డి బురుజు దగ్గర) కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషన్ తో జతపర్చిన అన్ని ధృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, అనేక్షరీ -I (రివైజ్డ్ అటా స్టేషన్ ఫారం) గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలను, 4 పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకుని రావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగించి వారిని బాధ పెట్టడం తగదు





**ఆలూరు ఆగస్టు 22:-** వికలాంగుల పెన్షన్లు తొలగించి వారిని బాధ పెట్టడం కూటమి ప్రభుత్వానికి తగదు అని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. వికలాంగుల పెన్షన్ తొలగింపుకు నిరసనగా శుక్రవారం ఆలూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద వికలాంగుల ధర్నాకు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మద్దతూ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మీడియా సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేను ఏదో ఒక సమస్య పైన పోరాడుతూనే ఉన్నానని అన్నారు.అర్హులుగా ఉన్న వికలాంగులకు పెన్షన్ లను అనర్హులుగా నోటీసులు ఇవ్వడం చాలా నీచమైన పని అని అన్నారు.సాక్షాత్తు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వికలాంగుల పెన్షన్ తీసివేయండి అని చెప్పడం చాలా దుర్మార్గం అన్నారు.వికలాంగుల పెన్షన్ నోటీసులు ఇచ్చిన ప్రతి ఒక్కరు కూడా మాకు పెన్షన్ రాకపోతే మేము ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన చెందుతున్నారన్నారు. పెన్షన్ పెంచామని మేము ఏమైనా అడిగినామా.? అందరితోపాటు మాకు కూడా 4000 రూపాయలు చాలు అని వికలాంగులు కోరుతున్నారన్నారు.నేను పార్టీలకతీతంగా వికలాంగుల తరపున పోరాడడానికి ఎంత దూరమైనా వస్తానని తెలిపారు.తొలగించిన పెన్షన్ ను ఇవ్వకపోతే వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తానన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కూటమి నాయకులకు బుద్ధి చెప్తారన్నారు. వికలాంగులకు న్యాయం జరిగే వరకు వారి తరపున నిరాహార దీక్ష చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు.తొలగించిన పెన్షన్ ఇవ్వకపోతే జిల్లా వికలాంగులతో అందరితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయని ముట్టడిస్తామని హెచ్చరించారు. వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివాజీ నగర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి గ్రామోత్సవం



**కడప రూరల్ ఆగస్టు 22:-** చింతకొమ్మదిన్నె మండలం కడప పులివెందుల రహదారిలో రేడియో టేషన్ పక్కన శివాజీ నగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి గ్రామత్సవం శనివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గొంటిమడుగు రామాంజనేయులు రాజు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు మూలవిరాట్ స్వామికి అభిషేకం పూల అలంకరణ ఆకు పూజ అర్చన తీర్థ ప్రసాదాలు ఉంటాయన్నారు. ఉదయం 10:30 నుంచి వేద పండితులచే హెూమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి యోగివేమన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ సిబ్బంది సే అన్న సంతర్పణ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కోరారు.

## రీ వెరిఫికేషన్ పేరిట వికలాంగుల పెన్షన్లు.. తొలగించడం బాధాకరం



**పత్తికొండ ఆగస్టు 22:-** రీ వెరిఫికేషన్ పేరిట వికలాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరం అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక నివాసంలో ఆమే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ పేరిట లక్షలాది మంది దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేసిందని, సెప్టెంబర్ నెల నుంచి పింఛన్లు ఇవ్వకుండా నోటీసులు జారీ చేశారన్నారు. అంగవైకల్యం, మాటలు రాని వారిని కూడా అనర్హులుగా ఈ ప్రభుత్వం పింఛన్లు తొలగించిందని ఇది బాధ కరం అన్నారు. కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్న తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. కూటమి నాయకులు మానవతా దృక్పథంతో ఆలోచించాలని, ఈ పింఛన్ తోనే చాలా కుటుంబాలు ఆసరాగా బతుకుతున్నారని తెలిపారు. అలాంటి వారి వేదనని అర్థం చేసుకొని తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్దించాలని, లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వికలాంగుల తరపున అండగా ఉండి పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలోని హై టెన్షన్ విద్యుత్ టవర్లు తొలగించాలి




**● గండి పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**

**వేంపల్లె ఆగస్టు 22:-** చక్రాయపేట మండలంలో ఉన్న గండి క్షేత్రంలోని పాపాఘ్ని నదిలో ఏర్పాటు చేసిన హై టెన్షన్ విద్యుత్ టవర్లును అధికారులు వెంటనే తొలగించాలని గండి పరిరక్షణ సమితి అధ్యక్షుడు, రైతు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు సింగారెడ్డి. రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గండి క్షేత్రం రాయలసీమలోనే అత్యంత ప్రఖ్యాతి గాంచిన పుణ్య క్షేత్రం అన్నారు. కొండల మధ్య వెలిసిన గండి క్షేత్రంలో హై టెన్షన్ విద్యుత్ టవర్లును ఏర్పాటు చేయడం వలన భక్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెప్పారు. మూడు నెలలు లోగా గండి క్షేత్రంలోని పాపాఘ్ని నదిలో ఏర్పాటు చేసిన హై టెన్షన్ విద్యుత్ టవర్లును తొలగించిక పోతే ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హై టెన్షన్ విద్యుత్ టవర్లు తొలగించడం పై చర్యలు తీసుకొవాలని కోరారు. పాపాఘ్ని నదిలో టవర్లు వేయడం వలన చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రమాదం జరగక ముందే పాపాఘ్ని నదిలో వేసిన హై టెన్షన్ విద్యుత్ టవర్లు తొలగిస్తే బాగుంటుందని సూచించారు. ప్రమాదవశాస్తూ హై టెన్షన్ విద్యుత్ వైర్లు తెగి పాపాఘ్ని నదిలో పడితే చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో ఉన్న చాలా మంది మనుషులతో పాటు ఎన్నో జీవరాసుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రస్తుతం గండిలో శ్రావణ మాస ఉత్సవాలు జరుగుతున్నాయని భక్తులకు ఈ విద్యుత్ టవర్లు కారణంగా తీవ్ర అసౌకర్యంగా ఉందని చెప్పారు. వేలాది మంది భక్తులు పాపాఘ్ని నదిలో పుణ్య స్నానాలు చేసే సమయంలో వచ్చే రేడియేషన్ కారణంగా భక్తులు బెంబేలు ఎత్తుతున్నట్లు చెప్పారు. ఈ విద్యుత్ టవర్లు గురించి పలుమార్లు జిల్లా కలెక్టర్ లకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇదివరకు తాను బిజెపి పార్టీలో ఉండడంతో కొందరు బిజెపి నాయకులు నువ్వే సమస్యలను లేవనెత్తితే ఎలా అని తన గొంతు నొక్కేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను బిజెపి పార్టీకి రాజీనామా చేశానని అన్నారు. ఇక నుంచి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని చెప్పారు. గండి క్షేత్రంలోని విద్యుత్ టవర్లు తొలగించే వరకు ప్రజలతో పోరాటం చేస్తానని చెప్పారు. తన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. రెండు ఉభయ రాష్ట్రాల్లో ప్రజా సమస్యలు ఎక్కడున్నా తాను స్పందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

**కర్నూలు ఆగస్టు 22:-** వివిధ శాఖల అభివృద్ధికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి వివిధ శాఖల కు నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయా శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగానే కలెక్టర్ల కాన్ఫరెన్స్,జిల్లా స్థాయి సమీక్ష,మండల స్థాయి సమీక్షలు ఉంటాయన్నారు.ఆయా శాఖల హెడ్ ఆఫీస్ నుండి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను జిల్లా లక్ష్యాలను కేటాయించారన్నారు.ఈ లక్ష్యాలను మండలాలకు కూడా విభజించి వాటిని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.అదే విధంగా 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సాధించిన లక్ష్యాల వివరాలను కూడా పొందుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ,హార్టికల్చర్,ఏపీ ఎంఐపీ,హార్టికల్చర్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు..అన్ని శాఖలు మండలాల వారీగా లక్ష్యాలు కేటాయించి,నివేదికను అందచేసి ఆమోదం పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,సిపిఓ హిమా ప్రభాకర్ రాజు,జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి,డ్వామా పిడి వెంకటరమణయ్య,జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి,ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేకపోవడం దురదృష్టకరం

**● కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ధ్రువకుమార్ రెడ్డి. ● పంచాయతీలో పారిశుధ్యం అధ్వానం. ● ఏదైనా మాట్లాడితే ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటారు? ● అభివృద్ధి చేయాలని ఉందా లేదా అంటూ సూటి ప్రశ్న**

**● కూటమి నేతలకు బూతల పై ఉన్న శ్రద్ధ అబివృద్ధిపై లేధు ● అర్హులైన వికలాంగులకు పెన్షన్ తొలగింపు అన్యాయం.**



**వేంపల్లె ఆగస్టు 22:-** గత కొన్ని నెలలుగా స్థానిక పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని,దీనిపై అధికార టిడిపి నాయ కులకు ఓట్లపై ఉన్న శ్రద్ధ,అభివృద్ధిపై లేకపోవడం చాలా దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కుళాయమ్మ ని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలకు పోలింగ్ బూత్ లపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీ మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు.పారిశుధ్య సమస్యలను పట్టించుకునే నాథుడే లేరంటూ మండిపడ్డారు.తమ మాటల్లో బూతులు మాట్లాడుకుంటారని,బూత్ లలో ఓట్లు గుద్దుకుంటారని,కానీ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారం కోసం ఒక్కరూ కూడా పట్టించుకోనే పాపాన పోలేదన్నారు.వేంపల్లె ప్రజలు, ప్రజానీకం కాదా! అంటూ ప్రశ్నించారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండడం మీకు ఇష్టం లేదా? అని నిలదీశారు.ఒక వేళ ఉప ఎన్నికలు వస్తేనే పట్టించుకుంటారా! అభివృద్ధి కోసం ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులతో రిక్వెస్ట్ చేసి రాజీనామా చేయిస్తామని ప్రశ్నల వర్షం కురిపించారు.పులివెందుల ఉప ఎన్నికల్లో ఓట్లకు ఖర్చు పెట్టిన వాటితో నియోజకవర్గంలోని మూడు మండలాల పంచాయతీల్లో అభివృద్ధి చేయవచ్చన్నారు.పులివెందుల టిడిపి నేతలు తమ అధినేతతో కలిసినప్పుడు అభివృద్ధి కోసం నిధులు తెచ్చారా! అన్నారు. మీకు అభివృద్ధి చేయాలని ఉందా లేదా అంటూ సూటిగా ప్రశ్నించారు.ఏదైనా మాట్లాడితే పులివెందుల ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటారని,రాజీనామా చేస్తే ఉప ఎన్నికలు వస్తాదే తప్ప అభివృద్ధి జరుగుతుందా అని అన్నారు.అలాగే పుట్టుకతో వికాలంగులై,అన్ని అర్హత కలిగిన వారికి పెన్షన్ తొలగించడం అన్యాయమని,వీరి జీవనానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాపోయారు.అలాగే గ్రామ సచివాలయం లో వికలాంగులు పింఛన్లు పెట్టాలని అడిగీతే గ్రామ సచివాలయంలో డబ్బులు వసులు చెస్తున్న విషయం అధికారులకు తెలిసిన అధికారులు పట్టించుకోక పోవటం ధారుణం అన్నారు.ఈ విషయాలపై ఎంపిడిఓ ని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు.ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేంపల్లె అభివృద్ధి కోసం దీక్ష చేస్తామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు రామాంజనేయరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రాఘవయ్య,వేమయ్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహెూబిలం పాలకమండలి చైర్మన్ పదవి కోసం త్రిముఖ పోటీ.



**ఉరవకొండ ఆగస్టు 22:-** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహెూబిలం దేవస్థాన పాలకమండలి చైర్మన్ పదవి కోసం త్రిముఖ పోటీ నెలకొంది.శుక్రవారం మోపిడి గ్రామానికి చెందిన దగ్గుపాటి సౌభాగ్య శ్రీరామ్ దరఖాస్తును దేవస్థాన ఈవో సాకేష్ రమేష్ బాబుకు సమర్పించారు.వారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం ఈవోకు సమర్పించారు.సౌభాగ్య శ్రీరామ్ రాజనీతి శాస్త్రంలో పట్టా పొందారు.బిజెపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.బిజెపి అగ్ర నేతలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.పదవుల పందేరంలో బిజెపికి ఒక పదవి కేటాయించాల్సిందే.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు ప్రక్రియలో ఆమెకు పదవి దక్కే ఛాన్సులు ఉన్నాయి.ఇక కూటమి ప్రభుత్వం,రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు మహిళా శ్రీ శక్తి పథకం కింద ఇప్పటికే ఉచిత బస్సు ఏర్పాటు చేసిన సంగతులు తెలిసిందే.చైర్మన్ ఆశావహుల జాబితాలో తొలి మహిళ ఈమె.మరో ఇద్దరు ఉన్నారు వారి విద్యార్హతలు అంతంత మాత్రమే. రాయంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రేగటి నాగరాజు విద్యార్హత 9వ తరగతి వరకు మాత్రమే కాగా మోపిడి గ్రామానికి చెందిన దాసరి తిప్పన్న విద్యార్హత పోల్చి చూస్తే అంతంత మాత్రమే. చైర్మన్ పదవి కోసం త్రిముక పోటీ నెలకొంది.ఒకరు ఓసి మహిళ ఇద్దరు బీసీలు.ఇది ఇలా ఉండగా కూటమి పార్టీ నుంచి జనసేన కార్యదర్శి గౌతమ్ సైతం ఆశావహుల జాబితాలో ఉన్నట్లు సమాచారం.శనివారం చైర్మన్ పదవి కోసం నాల్గవ అభ్యర్థిగా ఆయన దరఖాస్తు సమర్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.ఏది ఏమైనాప్పటికీ నామినేట్ పదవుల్లో సింహభాగం టిడిపి నేతలకు పంపిణీ చేస్తే కనీసం కూటమి భాగస్వామ్య పార్టీలైన బిజెపికి ఒకటి జనసేనకు చెరొకటి పంపిణీ చేయాల్సి ఉంది.రేషన్ షాపుల కేటాయింపులో ఇప్పటివరకు కూటమి పార్టీల నాయకులు గాని కార్యకర్తలు గాని మార్చుకైనా లబ్ధి పొందిన దాఖలాలు లేవు.ఏది ఏమైనాప్పటికీ ఆయా పార్టీల నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.అయితే పదవుల పంపిణీల్లో పయ్యావుల సోదరుల మాటే శాసనం వారి నిర్ణయమే కీలకం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

### భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి

### కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

**హైదరాబాద్,ఆగస్ట్22:** ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు– అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷–లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ–ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు.



భద్రాచలం–చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు– ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు– ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ–ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్ఎ÷–లో వస్తుండగా.. 26 గేట్లు– ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# డికెకు సిఎం పదవి దక్కేనా

### నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి

### అంతుచిక్కని కాంగ్రెస్ తీరు

బెంగళూరు,ఆగస్ట్22(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷– నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు– చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు– పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.



# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !




ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్దనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం



### భద్రతా సిబ్బంద కళ్లుగప్పి

### గోడదూకిన ఆగంతకుడు

### వెంటనే అప్రమత్తం

### అయిన పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ,ఆగస్ట్22:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
శనివారం,
23 ఆగస్టు 2025



# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు

### జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది

### భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్

టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది. నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం. జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను




ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. 2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.

# పాక్‌తో ఆడితే తప్పేంటి..?

### అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.

# బెంగళూరు మ్యాచ్‌లన్నీ బదలాయింపు

2025 మహిళల వన్డే వరల్డ్‌కప్ 2025 రీ షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30న ప్రారంభమైన టోర్నీ నవంబర్ 02న ముగుస్తుంది. అయితే ముందుగా ప్రకటించి షెడ్యూల్ ప్రకారం బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. భద్రకా కారణాల వల్ల చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌లను ఐసీసీ ఇప్పటికే రద్దు చేసింది. ఈ మ్యాచ్‌లనే ఐసీసీ రీ షెడ్యూల్ చేసి, శుక్రవారం ప్రకటించింది. భారత్ జట్టు బెంగళూరులో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్, ఓ లీగ్ మ్యాచ్ ఉన్నాయి. అలాగే నాకౌట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఉన్నాయి. అలాగే పాకిస్థాన్ జట్టు ఫైనల్‌కు చేరుకోకపోతే, ఫైనల్ మ్యాచ్ కూడా బెంగళూరులోనే జరగాల్సి ఉంది. తాజాగా ఈ మ్యాచ్‌లు అక్కడ నుంచి షిఫ్ట్ అయ్యాయి. బెంగళూరు మ్యాచ్‌లను నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియానికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఐసీసీ తాజాగా ప్రకటన చేసింది. అయితే మ్యాచ్ తేదీలు, తలపడాల్సిన ప్రత్యర్థులు అన్ని అలాగే ఉంటాయి. వేదిక మాత్రమే మారుతుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టీమ్‌ఇండియా మ్యాచ్‌లు, నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరుగుతాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంటే, ఆ మ్యాచ్ శ్రీలంకలో జరుగుతుంది. లేదంటే ఫైనల్ మ్యాచ్‌కు కూడా డివై పాటిల్ ఆతిథ్యం ఇస్తుంది.

# రింకూ సింగ్ సూపర్ సెంచరీ



2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు అదిరే న్యూస్. ఆల్‌రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరఠ్ మావెరిక్స్ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. తాజాగా గోరఖ్‌పుర్‌తో లఖ్‌నవూ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రింకూ శతకం బాది ఔరా అనిపించాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 8 సిక్స్‌లు, 7 ఫోర్లు ఉండడం విశేషం. అయితే మేరఠ్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్‌కే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్‌పుర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్‌లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు. కాగా, రీసెంట్‌గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్‌లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500o పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్‌తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు. వచ్చే నెల 09న ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో రింకూ సెంచరీతో రాణించడం భారత్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం అతడు యూపీ లీగ్‌లో ఆడుతున్నాడు. ఇది రింకూకు ప్రాక్టీస్‌గానూ ఉపయోగపడుతుంది. అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే, భారత్‌కు భారీ స్కోర్లు ఖాయం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత 14న పాకిస్థాన్, 19న ఒమన్‌తో తలపడనుంది. **ఆసియా కప్‌కు టీమ్‌ఇండియా జట్టు** సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్




# సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు ఘోర పరాభావం

### మూడు వన్డేల సిరీస్ 2-0తో కోల్పోయిన ఆసీస్

### 84 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం

సొంతగడ్డపై ఆస్ట్రేలియా జట్టుకు ఘోర పరాభావం ఎదురైంది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆసీస్ కోల్పోయింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 84 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో మాథ్యూ బ్రిట్జ్‌కే, ట్రిస్టన్ స్టబ్స్ రాణించగా.. బౌలింగ్‌లో లుంగి ఎంగిడి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకే ఆలౌటైంది. జోష్ ఇంగ్లీస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలోనూ ఆసీస్ 84 పరుగులతో చిత్తయ్యింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.

# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం




ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ %ూా%లో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ %ూా% నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ దుబాయ్ లేదా అబుదాబిలో ఆడవచ్చు, ఇది భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. సూపర్-4లో మెరుగైన ప్రదర్శన తర్వాత, ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్ జట్లు అర్హత సాధిస్తే, ఆసియా కప్ 2025లోనే ఈ రెండు జట్ల మధ్య మూడోసారి పోటీని చూడవచ్చు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఫైనల్ మ్యాచ్ కూడా సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. **ఆసియా కప్ కోసం భారత జట్టు** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివం దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా మరియు రింకు సింగ్. **ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు** సల్మాన్ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం, సాహిబ్‌జాదా ఫర్హాన్, సామ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది మరియు సుఫియాన్ ముఖీమ్.

# గోవాలో చిరు బర్త్‌డే వేడుకలు

## కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ -మీరెప్పటికీ మా హీరో అంటూ వీడియో షేర్



మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరు పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు. అయితే రామ్ చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది. 'ఇది కేవలం మీ పుట్టినరోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరము! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం, నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70 ఏళ్ల వయసులో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమానులు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.



# టిడిఆర్ సినిమా షురూ

టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించనున్నారు.ఇక ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా హీరో పవన్ కేసరి మాట్లాడుతూ "నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమా (%ఖీఅశ్రీఎ ఝఅ-అవతీ%) చేస్తుండటం ఆనందంగా ఉంది. విజయ్ మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు"అని అన్నారు. తలారి హేమావతి రెడ్డి మాట్లాడుతూ "పవన్, కావ్యతో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. శంకర్ ఓ మంచి కథతో రాబోతోన్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్, డైరెక్టర్ కుంచం శంకర్, విజయ్ బుల్గానిన్ తదితరులు పాల్గొన్నారు.

# మన శంకర వరప్రసాద్

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల




మెగా157। మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.


# అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి



నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.

# రామ్ గోపాల్ వర్మలా తయారవుతున్నావన్నారు

## : బాలీవుడ్‌పై అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ హిందీ చిత్ర పరిశ్రమపై, తన వ్యక్తిగత జీవితంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబైలోని వాతావరణం తనను మానసికంగా కుంగదీసిందని, చాలామంది తనను కాపాడే నెపంతో 'రామ్ గోపాల్ వర్మ దారిలో వెళుతున్నావు' అంటూ వ్యాఖ్యానించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ముంబైని వదిలి దక్షిణాదికి మకాం మార్చానని, ఇక్కడ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నానని ఆయన స్పష్టం చేశారు.తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనురాగ్ తన మనసులోని మాటను బయటపెట్టారు. "హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాతలు కేవలం బాక్సాఫీస్ లెక్కలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. సృజనాత్మకతను పట్టించుకోవడం లేదు. నా అభిప్రాయాలను ముక్కుసూటిగా చెబుతాననే కారణంతో నన్ను చెడుగా చూశారు. నాతో ఉంటే స్టూడియోల నుంచి అవకాశాలు రావని చాలామంది నన్ను దూరం పెట్టారు" అని ఆయన వాపోయారు.ఈ క్రమంలో తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని అనురాగ్ తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ కోసం తాను ఎంతో ఇష్టపడి చేస్తున్న 'మాగ్జిమమ్ సిటీ' అనే ప్రాజెక్ట్ అకస్మాత్తుగా ఆగిపోవడం తనను మరింత కుంగదీసిందన్నారు. "ఆ సమయంలో నేను హిందీ సినిమాలు చూడటం పూర్తిగా మానేశాను. కొత్త దర్శకులు, ముఖ్యంగా మలయాళ చిత్రాలను ఎక్కువగా చూడటం మొదలుపెట్టాను" అని పేర్కొన్నారు.

# సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కినెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. సమంత లీడ్ రోల్ లో రక్త్ బ్రహ్మాండ్.. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట.

త్వరలోనే ఈ సీరీస్ కు సంబందించిన అప్డేట్ బయటకు వస్తుంది. సమంత తెలుగు సినిమాలు చేయకపోవడంతో ఆమె తెలుగు ఫ్యాన్స్ కాస్త అప్సెట్ లో ఉన్నా కూడా అమ్మడు బాలీవుడ్ లో చేస్తున్న సినిమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656